జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక


చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

శనివారం | 7-2-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 585 పేజీలు: 4 వెల : రూ.7

# గోవిందునికి.. అప్రతిష్ట




CMRF
AP Chief
Minister Relief
Fund

Paid to
ఎం ఎల్ ఏ విజయవాడ (సురేష్) ₹5,000
+919063970079


Banking Name : Nambari Suryanarayana

Transfer Details

Transaction ID
T2504091110228022636396

Debited from
XXXXXX4774 ₹5,000
UTR: 472225306644

Powered by
UPI YES BANK




* ముఖ్యమంత్రి సహాయనిధి ఇప్పిస్తామంటూ ఎమ్మెల్యే అనుచరుడి కలెక్షన్లు * దరఖాస్తు చేయించేందుకు రూ.5వేలు, మంజూరైన తర్వాత రూ.5వేలు * ఎమ్మెల్యే పీఏ నంటూ సురేషుడి కలెక్షన్ల పర్వం * సీఎంఆర్‌ఎఫ్, ఇసుక, మద్యం, ఇలా అన్నింటి తలదూరుస్తున్న వైనం * శాసనసభ్యునికి చెడ్డపేరు తెస్తున్నారంటున్న తెలుగు తమ్ముళ్లు * సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న ఆడియో క్లిప్ * సీఎం పేషీకి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్న బాధితులు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 6 (వార్త):** అనారోగ్యంతో బాధపడుతూ, ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) ఒక వరం. మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీఎంఆర్‌ఎఫ్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్నారు. దరఖాస్తు చేసిన ప్రతి ఒక్క అర్హుడికి నిధులు మంజూరు చేస్తు ఆదుకుంటున్నారు. అయితే అధికార పార్టీ ఎమ్మెల్యేల అనుచరులు కొందరు దీన్ని క్యాష్ చేసుకుంటున్నారు. రోగుల కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులు మంజూరయ్యేలా చేస్తామని, తమకు కమీషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాలో పాతపట్నం నియోజకవర్గంలో ఇప్పటి వరకూ అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు బాధితులకు అందజేశారు. అక్కడి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కృషి అభినందనీయం. అయితే అతని అనుచరులు కొందరు సీఎంఆర్‌ఎఫ్ కింద నిధులు వచ్చేలా చూస్తామని చెబుతూ అక్రమాలకు పాల్పడుతున్నారు. ముఖ్య అనుచరుడు అయితే ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకునే ముందు రూ.5వేలు, మంజూరైన తర్వాత రూ.5వేలు చొప్పున కలెక్షన్ చేస్తున్నాడు. పీఏ నంటూ సురేషుడి చేస్తున్న కలెక్షన్ల వల్ల ఏకంగా శాసనసభ్యుడికే అప్రదిష్ట వస్తోందని గుసగుసలు ఉన్నాయి. ఇసుక, మద్యం.. ఇలా అన్నింటిలోనూ తలదూర్చి ఏకంగా తానే ఎమ్మెల్యేను, తన మాటే వేదవాక్కు, తాను చెప్పిందే జరుగుతుంది.. తాను ఎంత చెబితే అంత అన్నట్టు ప్రవర్తిస్తుండడంతో కొందరు టీడీపీ నాయకులు ఇబ్బందులు పడుతున్నారు. సురేషుడి లీలలు అతిక్రమిస్తుండడంతో కొందరు ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లినట్టు సమాచారం. అయితే అతడిని ఏరికోరి తెచ్చుకోవడంతో ఆ నేత దీన్ని పెద్దగా పట్టించుకోలేదన్న విమర్శలు కూడా తెలుగు తమ్ముళ్లు బహిరంగంగానే చేస్తున్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరులో సురేషుడి లీలలపై కొందరు సీఎం పేషీకి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. దీనికి సంబంధించిన ఆధారాలను ముఖ్యమంత్రికి పంపించేందుకు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఉన్న మరో వర్గం సన్నద్ధమవుతోంది.



* సిక్కోలు రైస్ మిల్లులకు విచ్చలవిడిగా తరలివస్తున్న ఒడిశా ధాన్యం * ఎల్ఎన్‌పేట మండలానికి బారులు దీరుతున్న వాహనాలు * నాలుగు రోజుల కిందట ఒడిశా ధాన్యం పట్టుకున్న అధికారులు * నిన్న రెండు లారీలతో వచ్చిన ధాన్యం * మీడియా ప్రతినిధుల రాకతో ఆ లారీలను పక్క మండలానికి పంపించేసిన మిల్లర్లు * అధికారులు పట్టుకోవడం విడిచిపెట్టడం అంతా మామ్ముళ్లే అంటున్న మిల్లర్లు

# ఎల్ఎన్‌పేట రైస్ మిల్లర్ల.. బరితెగింపు!



**ఎల్ఎన్‌పేట, ఫిబ్రవరి6 (వార్త):** ఒడిశా ధాన్యం.. ఆంధ్రాలోని రైస్ మిల్లర్లకు పెద్ద ఎత్తున తరలివస్తోంది. దీన్ని అడ్డుకట్ట వేయాలని పలుమార్లు కలెక్టర్, జేసీ సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహించి హెచ్చరికలు చేస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. మామ్ముళ్ల మత్తులో కొందరు అధికారులు మిల్లర్లతో కుమ్మక్కై ఒడిశా నుంచి ధాన్యాన్ని దళారుల సహకారంతో మిల్లులకు తీసుకువస్తూ కాసులు చేసుకుంటున్నారు. గత నాలుగు రోజుల క్రితం ఎల్ఎన్‌పేట మండలంలోని స్కాట్ పేట వద్ద ఓ రైస్ మిల్లువద్ద సుమారు 7 లక్షల విలువ చేసే ధాన్యం లోడ్‌ను సివిల్ సప్లయ్ అధికారులు పట్టుకున్న సంగతి తెలిసిందే. దీనిపై కేసు నమోదు చేసినట్లు సంబంధిత రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. శుక్రవారం ఉదయం ఆరు గంటల ప్రాంతంలో ఒడిశా నుంచి మరో రెండు ధాన్యం లారీలతో లోడ్లు ఎల్ఎన్‌పేట మండలానికి చేరాయి. ధనుకువాడ సమీపంలో ఉన్న ఓ రైస్ మిల్లుకు ఒక లారీ వెళ్లింది. మరో లారీ రావిచంద్రి అలికాం బత్తిలి రోడ్డుపై సుమారు రెండు గంటల సమయం పాటు నిలుపుదల చేశారు. అధికారులు వస్తున్నారన్న విషయం మిల్లర్లకు తెలియడంతో ఓ లారీని



సరుబుజ్జిలి వైపు తరలించేశారు. మరొక లారీ రైస్ మిల్లు నుంచి ధనుకువాడ మీదుగా పంపించివేశారు. సంబంధిత అధికారులకు ఉదయం 7గంటల సమయంలో ఒడిశా నుంచి ధాన్యం లోడ్‌లు మిల్లులకు వచ్చాయని మీడియా ప్రతినిధులు సమాచారం ఇచ్చినప్పటికీ ఏ ఒక్క అధికారి కూడా పది గంటలు వరకూ రాకపోవడం విడ్డూరం. అధికారులు నిర్లక్ష్యం వల్ల ఒడిశా నుంచి ఆంధ్రాకు అక్రమంగా ధాన్యం రవాణా అవుతోందన్న విమర్శలు ఉన్నాయి. కొందరు అధికారులు, మిల్లర్లతో కుమ్మక్కు అయ్యారని గుసగుసలు ఉన్నాయి. ఎల్ఎన్‌పేట మండలానికి నిత్యం ధాన్యం అక్రమ రవాణా గుట్టుచప్పుడు కాకుండా జరుగుతోందని, దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపి తనిఖీలు చేస్తే వాస్తవాలు బయటపడతాయని రైతులు పేర్కొంటున్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టి సారిస్తే కొంతమేరకైనా ఒడిశా ధాన్యం ఆంధ్రాకు రాకుండా అడ్డుకట్ట వేయవచ్చని రైతులు చెబుతున్నారు.

## బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవం

* నేటి నుంచి మందసలో వాసుదేవుని బ్రహ్మోత్సవాలు
* ముస్తాబైన మందస
* భక్తుల రక్షణకు భారీ బందోబస్తు



## శ్రీముఖలింగం శివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయండి

* రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
* కలెక్టర్, ఎస్పీలతో ఫోన్లో కీలక సూచనలు
* భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశం



లోపల పేజీల్లో

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## డ్రైవ్ మోడ్‌లో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే

**-పర్యవేక్షించిన డివిజనల్ అభివృద్ధి అధికారి శైలజ**

**మందస, ఫిబ్రవరి 6(వార్త):** డ్రైవ్ మోడ్ లో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను డివిజనల్ అభివృద్ధి అధికారి శైలజ పరిశీలించారు. డ్రైవ్ మోడ్ లో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే మందస మండలంలో చేపట్టినట్లు ఎంపీడీఓ తిరుమలకుమార్ తెలిపారు. కలెక్టర్ ఆదేశాలు మేరకు మండల పరిదిలో గల సచివాలయ సిబ్బంది ఫ్యామిలీ సర్వే డ్రైవ్ లో పాల్గొన్నారన్నారు. ప్రతీ నెల పింఛను పంపిణీ చేసే విధంగా తమ విధులకు హాజరై ప్రతీ ఒక ఉద్యోగి 30కి తగ్గకుండా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చేయవలసిందిగా ఆదేశించడమైనదన్నారు. సంబంధత అన్ని శాఖలు వారీ మండల అధికారులకు కూడా తెలియజేయడమైనదన్నారు.

మండలంలో సర్వే జరుగుతున్న తీరును డివిజనల్ అభివృద్ధి అధికారి బి.శైలజ పరిశీలన చేశారన్నారు. పర్యవేక్షణ అధికారులుగా మండల పరిషత్ పరిపాలన అధికారిగా బి.రుషేశ్వరరావు, హనుమంతు సురేష్, శంబాన ధనలక్ష్మి, సవర గురుమూర్తి, డి.గౌరీ, ఇందిర, హేమంత్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే గౌతు శిరీష**

**-మందసపై వరాల జల్లు**

**-రూ.5 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శ్రీకారం**



**మందస, ఫిబ్రవరి 6(వార్త):** సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయమని పలాస నియోజకవర్గ శాసనసభ్యురాలు గౌతు శిరీష అన్నారు. మందస మండలంలో ఆమె పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ శిరీష మాట్లాడుతూ ప్రతీ పల్లె ప్రగతికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. సుమారు ఐదు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాల, శంకుస్థాపనలు చేసి, మండల ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేశారు. గ్రామ గ్రామాన ప్రతీ అవసరాలను గుర్తించి, వాటిని తీర్చే దిశగా ఆమె వేసిన అడుగులు, మందస ప్రజల గుండెల్లో ఆమెపై ఉన్న నమ్మకాన్ని రెట్టింపు చేశాయి. సొండిపూడి గ్రామంలో జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు రూ.29 లక్షలతో నూతనంగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించారు. సిద్ధిగాం పంచాయతీ శ్రీరాంపురం గ్రామంలో నాబార్డ్ నిధులు రూ.30 లక్షల తో నిర్మించిన మందస పి.ఏ.సి.ఎస్. గోదాం, గౌడగురంటి నుండి అంబటికాంబరం వరకు పీఎంజన్మన్ నిధులు రూ.3.65కోట్లతో నిర్మించిన తారు రోడ్డును ప్రారంభించారు. హెున్నాలి పంచాయతీ కొరడావడి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.7లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని, కొంకడాపుట్టి గ్రామ పంచాయతీ పరిధిలోని మూడు గ్రామాల్లో రూ.38.50 లక్షల వ్యయంతో పూర్తి చేసిన ఇంటింటి కుళాయి కనెక్షన్లను ప్రారంభించారు. మందస పట్టణంలో రూ.73.40 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఇంటింటికీ కుళాయి పథకానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణితంపై పట్టు ఉంటేనే విద్యార్థికి భవిష్య



**పలాస, ఫిబ్రవరి 6 (వార్త):** గణితంపై పట్టు ఉంటేనే విద్యార్థికి భవిష్యత్తు ఉంటుందని కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నమ్మ నాయుడు స్పష్టం చేశారు. పలాస మండల స్థాయిలో జరిగిన గణిత క్విజ్ పోటీలలో జడ్పీహెచ్ సాయి కాలనీ విద్యార్థులు మూడవ స్థానం కైవాసం చేసుకున్నారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం చిన్ననాయుడు మాట్లాడుతూ గణితంపై పట్టు ఉంటే విద్యార్థుల భవిష్యత్తు మెరుగ్గా ఉంటుందని, ఎందుకంటే అది సమస్యల పరిష్కారం, తార్కిక ఆలోచన, ఉద్యోగ అవకాశాలకు పునాదని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో గణిత నైపుణ్యాలు తక్కువగా ఉండటం వల్ల విద్యార్థులు భవిష్యత్తులో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులను, గణిత ఉపాధ్యాయిని తాపరపల్లి బాలమ్మకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి కాలనీ పాఠశాల హెచ్ఎం కళ్యాణి, ఉపాధ్యాయులు ఢిల్లేశ్వర రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఔదార్యం

**-స్నేహితుల కుటుంబాలకు సాయం**



**మందస, ఫిబ్రవరి 6(వార్త):** కష్టాల్లో, సుఖాల్లో తోడుంటారు స్నేహితులు. నిజమైన స్నేహితుడు తన ఫ్రెండ్ ఆదుకోవడానికి ప్రయత్నిస్తూనే ఉంటాడు. దీనికి ఉదాహరణగా మందస మండలంలోని హరిపురం జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు నిలిచారు. వారంతా 2000-2001విద్యా సంవత్సరంలో హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. వారిలో లక్కోజు రమేష్ అనే స్నేహితుడు పదేళ్ళ క్రితం మరణించాడు. తమ మధ్య లేకపోయినా, రమేష్ జనాపకాలను గుర్తు చేసుకుని ఆయన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా మరో క్లాస్ మేట్ మడియా దుర్యోధన 2026 జనవరి 24న మరణించారు. ఆయన కుటుంబానికి కూడా ఆర్థిక సాయం అందించారు. పూర్వ విద్యార్థులకు కష్టం కలుగగా కలసి చదువుకున్న స్నేహితులు సాయం అందించడంపై స్థానికులు వారిని అభినందించారు. కార్యక్రమంలో పొందూరు మోహిని, అలగరి శకుంతల, మురళి, తాతారావు, కృష్ణారావు, ఈశ్వరరావు, బాలకృష్ణ, కూర్మారావు, జనార్దన పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి మందిరం 4వ వార్షికోత్సవం



**పలాస, ఫిబ్రవరి 6(వార్త):** ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం జిల్లా పలాస సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో సాయి ప్రశాంతి మందిరంలో విగ్రహ 4 వ వార్సికోత్సవం సందర్బంగా స్వామి వారి దివ్య విగ్రహానికి వివిధ సుగంధ ద్రవ్యలు, నరికేలా, పంచామృతా అభిషేకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ ధాత ఎరుకోలా వాసు జ్యోతి దంపతులు, కన్వినర్ తిరుమల- మాధవి దంపతులుచే ధర్మపురి కాశ్యప శర్మచే నిర్వహించారు. సాయంత్రం 6 గల కు నామ సంకీర్తన అనంతరం శ్రీకాకుళం జిల్లా ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ శ్రీ అనాది గుప్త ఆధ్యాత్మిక ప్రసంగం శనివారం పలాస సాయి ప్రశాంతి మందిరం 29వ వార్సికోత్సవం సందర్బంగా నగర నామ సంకీర్తనలతో పాటుగా సా 5 గంటలకు పల్లకి ఉత్సవం సా 6 గంటలకు"సామూహిక శత గలర్చన"స్వామి దివ్యాస్సిసులుతో జరుగుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా సాధన శిబిరం ఇంచార్జి జెసిహెచ్ శ్రీనివాస్- లత,శ్రీ సత్య సాయి ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ రామేశం, పూర్వపు కన్వినర్లు కౌంతేయుడు, సూర్యప్రకాష్, జగదీష్, శరత్, సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

**జి.సిగడాం, ఫిబ్రవరి 6(వార్త):** గేదేల పేట జంక్షన్ నుండి వాంద్రంగి రైల్వే బ్రిడ్జి వరకు 2కోట్ల 75 లక్షలతో 6.4 కిలోమీటర్లు బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. శుక్రవారం నాటికి 4 కిలోమీటర్లు మేరా బీటీ రోడ్డు పనులను చేపట్టారు. ఈ రోడ్డు నాణ్యత పనులను క్వాలటీ కంట్రోల్ ఈఈ శ్రీనివాస నాయక్, డీఈ గౌరీశ్వరరావు,పరిశీలించారు. వారు మట్లాడుతూ నాణ్యతలో రాజీపడకుండా నిర్దేశించిన సమయంలో పనులను పూర్తిచేయాలని తెలిపారు.ముఖ్యంగా రోడ్డు నిర్మాణంలో ఉపయోగిస్తున్న సామగ్రిని, పద్ధతులను తనిఖీ చేసి, నాణ్యతా ప్రమాణాలను పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు.ఆర్అండ్‌బీ స్థానిక అధికారులు, క్షేత్రస్థాయిలో పర్యటించి, రోడ్డు నాణ్యతను స్వయంగా పరిశీలించాలన్నారు. పనులు పూర్తియిన వెంటనే ప్రమాదా నివారణ హెచ్చిరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అదేశించారు. వారితో పాటు డీఈ గణపతిరావు,క్వాలిటీ కంట్రోల్ ఎఈఈ జగన్మోహన్ రాజు, వి.వాసు, 'స్థానిక ఈఈ పిటి.రాజు ఉన్నారు.



# వాసుదేవుని బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

**-600మంది వలంటీర్లతో సేవలు**

**-బ్రహ్మోత్సవాలకు ప్రొటోకాల్ వర్తింపు**

**-ఉత్సవాలకు భక్తుల సహకరించాలి**

**-ప్రధాన అర్చకులు**

**గోపినంబాళ్ల దాసుకూర్మాచార్యులు**



**మందస, ఫిబ్రవరి 6(వార్త):** శ్రీవాసుదేవుని బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం చేసినట్టు ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులైన గోపినంబాళ్ల దాసుకూర్మాచార్యులు వివరించారు. ఆలయ అభివృద్ధి కమిటీ నాయకులతో కలసి, వాసుదేవుని సన్నిధిలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జరిగే బ్రహ్మోత్సవాలకు భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందన్నారు. దీంతో పోలీసులు, ఆరోగ్యశాఖ, పంచాయతీశాఖ, అగ్నిమాపక సిబ్బందిలకు సమాచారాన్ని రాతపూర్వకంగా అందజేసినట్టు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు సుమారు 150మంది యువత, ఆండాళ్లగోష్ఠి మహిళలు, కాంతిమతి గోష్ఠి, రామానుజయూత్, ఆలయ అభివృద్ధి కమిటీ, శ్రీవాసుదేవసేవాసమితిలకు చెందిన సుమారు 600 నుంచి 700 మంది వరకు భక్తులు సేవలందిస్తారన్నారు. మూడు రోజుల పాటు భక్తులు ఆలయానికి ఎక్కువగా వచ్చే అవకాశముందని, గతంలో కన్నా రెట్టింపు వస్తారన్నారన్నారు. స్వామి కల్యాణానికి 20వేల మందికి పైగా భక్తులు వస్తారని, తగిన రక్షణ, సేవలు అందివ్వడానికి ఏర్పాట్లు చేశామన్నారు. 18మంది పండితులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటారన్నారు. క్యూలైన్, సెక్యూరిటీ, ప్రవేశం, ఎగ్జిట్ తదితర ఏర్పాటు పోలీసులు, యువకులతో కలసి నిర్ణయించామన్నారు. వీవీఐపీలు సుమారు 110 మంది వస్తారని, ఉన్నతాధికారులు, న్యాయవ్యవస్థ, ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ పాటిస్తామన్నారు. 9, 10, 11, 12 తేదీల్లో అన్నదానం ఉంటుందన్నారు. ఆలయ ఆవరణలో భక్తులు దీపారాధన చేయకూడదని సూచించారు. అదేవిధంగా ఫైర్ రెసిస్టెన్స్ సిలండర్లను అందుబాటులో ఉంచామని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ తరుపున 12మందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు అందజేయనున్నామన్నారు. దాతలకు కూడా ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నామన్నారు. వీవీఐపీ, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ముందుగా శానాపతి కిషోర్ కుమార్ 8919272300, దేవరశెట్టి మార్కండేయులు 9440121852, కరతల తిరుపతిరావు 986606620 అనే ఫోన్ నంబర్లుకు సమాచారం ఇవ్వాలని కోరారు. భక్తులు పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందివ్వాలని, దీంతోనే బ్రహ్మోత్సవాలు విజయవంతం అవుతాయన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులైన గోపినంబాళ్ల దాసుకూర్మాచార్యులుతో పాటు అభివృద్ధి కమిటీ ప్రతినిధులు శానాపతి కిషోర్ కుమార్, దేవరశెట్టి మార్కండేయులు, కరతల తిరుపతిరావు(నారాయణరావు), సాసుమాన యోగి, సేనాపతి విఘ్నేశ్వరరావులు కూడా ఉన్నారు.

## ప్రభుత్వ బడుల పరిరక్షణకు పోస్టర్ ఆవిష్కరణ



**నరసన్నపేట, ఫిబ్రవరి 6 (వార్త):** నరసన్నపేట ఎంఆర్సి ఆవరణలో శుక్రవారం 'ప్రభుత్వ బడిని కాపాడుకుందాం' అనే నినాదంతో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు యు. శాంతారావు, పి. దాలినాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్య వ్యవస్థను ప్రజల్లో మరింత విశ్వసనీయంగా నిలబెట్టేందుకు ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వారు పేర్కొన్నారు. యుటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలోని ఉన్నత ప్రాథమిక, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, యుటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వ బడుల పరిరక్షణే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.

## జంగిల్ క్లియరెన్స్ చేయరూ..!



**జి.సిగడాం, ఫిబ్రవరి 6(వార్త):** పొగిరి గ్రామం నుండి జి.సిగడాం మరియు సర్వేశ్వరపురం నుండి జి.సిగడాం మండల కేంద్రానికి వెళ్లి వచ్చే ప్రదాన రహదారిలో పిచ్చి చెట్లు, ముళ్ల కంపలు దట్టంగా పెరిగిపోయి వాహనచోదుకులు,ప్రజలు, అధికారులు రాకపోకలకు సాగించేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు.దట్టంగా ఒక ప్రక్క జంగిల్స్ పెరిగిపోవడం, మరో ప్రక్క శీతాకాలం సీజన్ వలన పోగ మంజు కురువడంతో ఈ రహదారి ప్రమాదాల నిలయంగా మారింది.రోడ్డుపైకి చెట్ల కొమ్మలు వ్యాపించడంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. తరచూ పలుసార్లు ప్రమాదాలు జరుగుతూ ప్రజలు క్షతగాత్రులుగా మారుతున్నారు. చెట్ల కొమ్మలు రోడ్డుపైకి వ్యాపించడంతో వాహనదారులకు దారి కనిపించక ఇటు వాహనదారులు, అటు ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రజల ఇబ్బందులు పాలకులకు, అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహారిస్తున్నారని ప్రయాణికులు చెప్పుకోస్తున్నారు. దీనికి సంబంధించిన శాఖ అదికారులు వారు చర్యలు తీసుకోవల్సిందిగా ప్రజలు వేడుకుంటున్నారు.

# పీఆర్సీని తక్షణమే అమలు చేయాలి



**మందస, ఫిబ్రవరి 6(వార్త):** పీఆర్సీను తక్షణమే అమలు చేయాలని పోస్ట్ కార్డు ఉద్యమంలో యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మందస మండల కేంద్రంలోని స్థానిక విద్యాశాఖాధికారి కార్యాలయంలో యుటీఎఫ్ మందస మండల శాఖ ఆధ్వర్యంలో ఊరి బడి కాపాడుకుందాం పోస్టర్ ఆవిష్కరణ, పీఆర్సీ, ఐఆర్ వంటి ఆర్థిక అంశాలపై పోస్ట్ కార్డు క్యాంపైనింగ్ మండల విద్యాశాఖ అధికారులు ఎం.లక్ష్మణరావు, ఎం.భాస్కరరావు చేతుల మీదుగా జరిగింది. కార్యక్రమానికి యుటీఎఫ్ మందస మండల శాఖ అధ్యక్షుడు జగదీష్ బడిత్య అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి జయరాశీమాలి మాట్లాడుతూ 2023 జూలై 1వ తేదీ నుంచి అమలు కావాల్సిన 12వ పిఆర్సి కమిషన్ ను ఇప్పటికీ ఏర్పాటు చేయకుండా పాలకవర్గాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. పలుమార్లు విన్నవించినప్పటికీ ప్రభుత్వాల నుంచి స్పందన లేకపోవడం ఉద్యోగుల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పిఆర్సి కమిషన్ ను వెంటనే నియమించి, 29శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య రోజు రోజుకు తగ్గుతుండటం రానున్న ప్రమాదానికి సంకేతమని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ బడులను కాపాడుకోవాలంటే అందరూ బాధ్యతగా ముందుకు రావాలని బడిబాట కార్యక్రమాన్ని, ప్రతి ఉపాధ్యాయుడు ముఖ్యమంత్రి ఆఫీస్ చిరునామాకు పోస్ట్ కార్డు ద్వారా ఆర్థిక అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉత్తరాలు వేసే కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జిల్లా కౌన్సిలర్లు కంచరాన మాధవరావు, రెయ్యి కృష్ణారావు, తరణి సోమేశ్వరరావు, మజ్జి శివకేశ్వరావు, సార భాస్కరరావు, కాసం శ్రీనివాసరావు, మజ్జి వైకుంఠ రావు, మార్పు జగన్ మోహన్ రావు, కుత్తుం ప్రకాశరావు, సీపాన సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయొద్దు

**మందస, ఫిబ్రవరి 6(వార్త):** మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయొద్దని, 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పలువురు నాయకులు అన్నారు. మందస మండలం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీల సమన్వయంతో అనేక ఫోరాటాల ఫలితంగా వచ్చిన మహాత్మగాంధీ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచి, పూర్తిగా లేకుండా చేయడానికి పన్నాగాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అల్లుతున్నాయని, ఇందుకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నడిపి, ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. దేశంలో గల సంపదను కార్పొరేట్లకు అప్పనంగా అప్పజెప్పి ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారన్నారు. మనిషి జీవితంలో భాగమైన, విడదీయరాని విద్య, వైద్యాన్నికూడా పీ4 పద్ధతిలో ప్రైవేటీకరిస్తున్నారంటే, ఇంతకంటే దారుణం ఇంకొక రాష్ట్రంలో ఉండదన్నారు. ప్రభుత్వం తన ఇష్టారాజ్యాంగ 99పైసలకే భూములు కార్పోరేట్లకు అప్పజెప్పడం దారుణం అన్నారు. కార్మిక, రైతాంగ చట్టాలన్నింటినీ కాల రాసి, తేలికపాటి చట్టాలుగా మార్చి4లేబర్ కోడ్లుగా మార్చి, కార్మికులను వీధిలో పడేసారన్నారు. 8గంటల పని దినాన్ని 12గంటలు చేయాలనీ ప్రభుత్వే డిమాండ్ చేస్తోందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విదినాలకు వ్యతిరేకంగా కలిసి పోరాడి, హక్కులు కాపాడుకోవాలన్నారు. సమస్యలతో కూడిన మెమోరాండాన్ని తహసీల్దార్ మిస్క శ్రీకాంత్ కు అందజేశారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు మద్దిల రామారావు, జనశక్తి నాయకుడు కోనేరు రమేష్, గిరిజన సంఘం నాయకులు నరసింహులు, మాధవరావు, సావిత్రి తదితరులు పాల్గొన్నారు..



## వైసీపీ కుట్రలో భాగమే

## శ్రీవారి లడ్డూ కల్తీ నెయ్యి కుంభకోణం

**జనసేన నాయకులు నందిగాం ధర్మారావు**

**పలాస, ఫిబ్రవరి 6(వార్త):** వైస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన కుట్రలో భాగమే ఈ శ్రీవారి లడ్డూ కల్తీ నెయ్యి కుంభకోణమని జనసేన నాయకులు నందిగాం ధర్మారావు మండిపడ్డారు. పలాసలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇడ్లీ పిండి, దోశ పిండి, ఐస్‌క్రీం, పల్లీ చిక్కీ తయారుచేసే శ్రీ వైష్ణవి డైరీ వద్ద, పెద్ద స్థాయిలో ఆవు నెయ్యి తయారీ అనుభవం కానీ, మౌలిక వసతులు లేవని సిబిఐ నేతృత్వంలోని సిట్ సమర్పించిన చార్జ్‌షీట్ స్పష్టం చేస్తోందని ఆయన గుర్తు చేశారు. అయినా కూడా, టిటిడి నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ పొందిన ఎ.ఆర్. డెయిరీ ఈ యూనిట్‌ను స్థానిక ప్రాసెసింగ్ కేంద్రంగా చూపిస్తూ, నెయ్యి ప్రాసెసింగ్ జరిగినట్టుగా తప్పుడు ఇన్వాయిస్‌లు, కల్పిత రికార్డులు సృష్టించి కాంట్రాక్ట్‌ను నడిపినట్టు తేలిందని తెలిపారు. ఇడ్లీ పిండి తయారు చేసే శ్రీ వైష్ణవి డైరీతో పామ్ ఆయిల్ వ్యాపారులు కుమ్మక్కై, పామ్ ఆయిల్, కెమికల్స్, ఇతర కొవ్వు ఆధారిత మిశ్రమాలను ఆవు నెయ్యిలా చూపించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఒక ప్రణాళికాబద్ధంగా హైందవ సంప్రదాయాలపై గత వైస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన కుట్రలో భాగమే ఈ శ్రీవారి లడ్డూ కల్తీ నెయ్యి కుంభకోణమని చెప్పారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## మహాశివరాత్రి మహోత్సవాలకు శ్రీముఖలింగేశ్వరంలో పందిరి రాట

**జలుమూరు, ఫిబ్రవరి 6 (వార్త):** మహాశివరాత్రి మహోత్సవం సందర్భంగా శ్రీ ముఖం గ్రామంలోని శ్రీముఖలింగేశ్వర ఆలయంలో 15 నుంచి 18వ తేదీ వరకు మహా శివరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం పందిరిరాట వేశారు. కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో ఏడుకొండలు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ శివ ప్రసాద్ పాడి, సర్పంచ్ సతీష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మహా శివరాత్రి క్యూలైన్‌లో ఈ కార్యక్రమం ప్రారంభించామని ఎండోమెంట్ ఈవో ఏడుకొండలు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ శివప్రసాద్ పాడి తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పురోహితులు, అర్చకులు పాల్గొన్నా రు. అనంతరం 58 రోజుల వ్యవధికి సంబంధించిన హుండీలను తెరిచి లెక్కించగా, రూ.2,92,148ల ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.



# కిసాన్ మేళాతో రైతులకు ఆర్థిక పుష్టి

### -వ్యవసాయాధారిత వ్యాపారవేత్తలుగా అన్నదాతలు ఎదగాలి
### - ఎమ్మెల్యే గొండు శంకర్
### 50 స్టాల్లతో కేవీకేలో ఘనంగా నిర్వహణ

**ఆమదాలవలస, ఫిబ్రవరి 6(వార్త):** రైతులు కేవలం పంటలు పండించడమే కాకుండా, వాటిని ప్రాసెసింగ్ చేసి, గ్రూపులుగా ఏర్పడి మార్కెటింగ్ చేసుకోవడం ద్వారా ఆర్థికంగా లాభపడాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రం, శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహించిన 'కిసాన్ మేళా కార్యక్రమానికి ఆయన గౌరవ అతిథిగా హాజరయ్యారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి ఆయన 50కి పైగా ఏర్పాటు చేసిన వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్లను సందర్శించారు. కార్యక్రమంలో మరో గౌరవ అతిథిగా పాల్గొన్న ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆర్. శారదా జయలక్ష్మి దేవి మాట్లాడుతూ.. ప్రతి రైతు కుటుంబం నుంచి ఒక వ్యవసాయాధారిత వ్యాపారవేత్త తయారవ్వాలని ఆకాంక్షించారు. ఇందుకోసం కేవీకేలు నిరంతరం సాంకేతికతను, శిక్షణను అందిస్తున్నాయని తెలిపారు. వర్సిటీ విస్తరణ సంచాలకులు డాక్టర్ జి. శివనారాయణ మాట్లాడుతూ పెసర సాగులో విలువాధారిత ఉత్పత్తుల ద్వారా వచ్చే లాభాలను వివరించగా, పరిశోధనా సంచాలకులు డాక్టర్ పి.వి. సత్యనారాయణ సాగులో రైతులు ఎదుర్కొంటున్న సందేహాలను నివృత్తి చేశారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సహ పరిశోధనా సంచాలకులు డాక్టర్ సి.హెచ్. ముకుంద రావు, కేవీకే అధిపతి డాక్టర్ కె. భాగ్యలక్ష్మి, విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ జి.ఎస్. రాయ్ ఆధ్వర్యంలో ఈ సదస్సు దిగ్విజయంగా జరిగింది. కేవలం వరిపైనే ఆధారపడకుండా సమీకృత వ్యవసాయ విధానాలు అవలంబించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర కోస్తా మండల పరిశోధన స్థాన అధిపతులు, ప్రధాన శాస్త్రవేత్తలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, ఎఫ్.పి.ఓ సభ్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ముమ్మరంగా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే



**జి.సిగడాం, ఫిబ్రవరి 6(వార్త):** ప్రభుత్వ అదేశాలమేరకు యూనిఫైడ్ సర్వే శరవేగంగా చేయాలని ఎంపీడీవో జి. రామకృష్ణారావు తెలిపారు. శుక్రవారం పెంట గ్రామంలో పంచాయతీ కార్యదర్శి దుర్గారావు ఆధ్యర్యంలో ఆయెన తో పాటు ఎస్.కిషోర్, నర్సింగరావు, సంతోష్ కుమార్,సురేష్ లతో పాటు నచివాలయ సిబ్బంది ముమ్మరంగా యూనిఫైడ్ ప్యామలీ సర్వేను ( ఏకీకృత) ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబ వివరాలను అడిగి తెలుసుకొని ప్రభుత్వ రికార్డ్ యాప్ లో ఖచ్చితంగా నమోదు చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ రికార్డుల్లో ప్రతి కుటుంబం వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారా, అర్హత ఉండి కూడా పథకాలకు దూరమైన వారిని గుర్తించడం ఈ సర్వే ప్రధాన లక్ష్యమని. దీనివల్ల పౌర సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా అందుతాయన్నారు. ఒకసారి డేటా అప్డేట్ అయితే, కుల, ఆదాయ లేదా ఇతర ప్రభుత్వ ధృవపత్రాల కోసం పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సామాజిక పింఛన్లు, రేషన్ కార్డులు మరియు ఇతర పథకాలు నేరుగా అందుతాయని తెలిపారు.

## పాఠశాలల బలోపేతానికి విద్యాంజలి కృషి



**నరసన్నపేట, ఫిబ్రవరి 6 (వార్త):** ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో రాష్ట్ర విద్యాశాఖ చేపట్టిన విద్యాంజలి కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని సీఎంఓ శ్రీధర్ తెలిపారు. శుక్రవారం నరసన్నపేట మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, విద్యాంజలి ద్వారా సమాజం పాఠశాలల అభివృద్ధిలో భాగస్వామ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ పేడాడ దాలినాయుడు మాట్లాడుతూ, సమాజంలో ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని, వాటి అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యాంజలి కార్యక్రమం ద్వారా మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు విద్యా ప్రమాణాలు పెరుగుతాయని ఆయన తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు పాల్గొని, కార్యక్రమ అమలు విధానం, లక్ష్యాలపై చర్చించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## యూనిఫైడ్ సర్వేను వేగవంతం చేయాలి



**సారవకోట, ఫిబ్రవరి 6(వార్త):** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని సారవకోట మండల ఎంపీడీవో మురళీమోహన్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో జరుగుతున్న సర్వేను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యూనిఫైడ్ కుటుంబ సర్వే ద్వారా ప్రతి కుటుంబానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అర్హత, అమలు విధానం స్పష్టంగా గుర్తించవచ్చని చెప్పారు. ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా, పారదర్శకంగా అమలు కావాలంటే ఈ సర్వే కీలకమని పేర్కొన్నారు. సంబంధిత సిబ్బంది సమన్వయంతో పని చేసి సర్వేను వేగవంతంగా, ఖచ్చితంగా పూర్తి చేయాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి కుటుంబ వివరాలను సేకరించాలని ఆయన ఆదేశించారు.

## డీఆర్‌సీ సమావేశం వాయిదా

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 6(వార్త):** జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈనెల 7న జరగాల్సిన జిల్లా సమీక్షా కమిటీ సమావేశం వాయిదా పడింది. జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి అధ్యక్షతన నిర్వహించాల్సిన ఈ భేటీని అనివార్య కారణాల వల్ల వాయిదా వేస్తున్నట్లు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి లక్ష్మీ ప్రసన్న తెలిపారు. వివిధ శాఖల ప్రగతిపై జరగాల్సిన ఈ సమీక్షా సమావేశ తదుపరి తేదీని త్వరలోనే ప్రకటిస్తామని ఆమె పేర్కొన్నారు.

## సున్నాపూర్ బీచ్ ఫెస్టివల్‌లో అలరించిన నృత్యాలు

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 6 (వార్త):** ఒడిశా సున్నాపూర్ బీచ్ ఫెస్టివల్ లో ఇచ్ఛాపురం స్వేచ్ఛా నృత్య తరంగిణి నాట్య శిక్షణాలయం నాట్య కళాకారులు గురువారం రాత్రి ముగింపు వేడుకల్లో కూచిపూడి నాట్య ప్రదర్శనలో పాల్గొన్నారు.నాట్య గురువు మంగి దివ్య శిష్య బృందం కే. కుమార్. డి. శిరీష పట్నాయక్. బి. భవాని. పి. వర్షిత. డి. ఉపాసన. సిహెచ్. భూమిక. పి. చార్వి బి. జోష్న. కె వి ఎల్. గాయత్రి. శివతాండవం ప్రదర్శించారు ప్రేక్షకులు కళాకారులకు ప్రశంసించారు. ఒడిస్సా ప్రభుత్వ అధికారులు సర్టిఫికెట్స్ మరియు మెమోటోతో సత్కరించారు. ఈ అవకాశం ఇచ్చిన బరంపురం నాట్య గురువు లక్ష్మణ్ కుమార్ దాస్‌కి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులకు ప్రత్యేక అభినందనలు అకాడమీ అధ్యక్షులు కే గోవిందరావు కోశాధికారి మంగి దానమ్మ తెలిపారు.



## బ్రహ్మోత్సవాల బందోబస్తుకు ప్రత్యేక పోలీసులు

### -బంగారు ఆభరణాలను జాగ్రత్తగా ఉంచుకోవాలి
### -సివిల్ డ్రెస్ లో పోలీసుల ప్రత్యేక నిఘా
### -పోలీసులకు భక్తులు సహకరించాలి
### -మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్



**మందస, ఫిబ్రవరి 6(వార్త):** మందసలో ఎంతో వైభవంగా జరిగే వాసుదేవుని బ్రహ్మోత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ చెప్పారు. స్థానిక పోలీసు స్టేషన్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుమారు 70 నుంచి 80 మంది వరకు ప్రత్యేకంగా పోలీసులను నియమించామన్నారు. కాశీబుగ్గరూరల్ సీఐతో పాటు ముగ్గురు ఎస్ఐలు, ఐదుగురు హెడ్ కానిస్టేబుళ్లతో కానిస్టేబుల్స్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళికసిద్ధం చేశామని, భక్తులు కూడా సహకరించాలని కోరారు. భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని, బంగారు ఆభరణాలు భక్తులు జాగ్రత్తగా ఉంచుకోవాలని, చిన్న పిల్లలను తమ వెంట జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. చీపి రోడ్డు జంక్షన్ నుంచి మందస స్మశానం వరకు, శ్రీవాసుదేవుని ఆర్చీ నుంచి పాతతహసీల్దార్ కార్యాలయం వరకు ట్రాఫిక్ నిబంధనలు ఉంటాయని తెలిపారు. ర్యాగింగ్ చేస్తే సహించబోమని, అటువంటి వారిని గుర్తించడానికి సివిల్ డ్రెస్ లో ప్రత్యేక పోలీసులు గస్తీ తిరుగుతుంటారన్నారు. ఎగ్జిబిషన్ వద్ద కూడా క్లాడ్ ఉంటుందని, భక్తులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయడానికి పోలీసులకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఎస్ఐ కృష్ణప్రసాద్ కోరారు.

## మండల స్థాయి క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**నరసన్నపేట, ఫిబ్రవరి 6(వార్త):** జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇటీవల నిర్వహించిన మండల స్థాయి క్విజ్ పోటీల్లో నరసన్నపేట మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి విజయం సాధించారు. ఈ పోటీల్లో కంబకాయ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానాన్ని, గుండివిల్లిపేట మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని, సత్యవరం జడ్పీ పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. శుక్రవారం సత్యవరం జడ్పీ పాఠశాల ప్రాంగణంలో విజేత విద్యార్థులను ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల గణిత ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు పాల్గొని, విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ క్విజ్ పోటీలు విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించడమే కాకుండా, వారి మేధస్సు మరియు పోటీ స్ఫూర్తిని వెలికితీయడంలో కీలక పాత్ర పోషించాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

## ఎమ్మెల్యే వస్తే..ఆక్రమణలు చూపిస్తా : శిష్టు



**పలాస, ఫిబ్రవరి 6 (వార్త):** ఎమ్మెల్యే వస్తే రండి ఆక్రమణలు చూపిస్తానని పలాస ఎమ్మెల్యేకు శిష్టు గోపి సవాల్ చేశారు. పలాస-కాశీబుగ్గలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరుగుతున్న భూకబ్జాలపై సాక్షాదారాలతో తమ పార్టీ నిరూపిస్తే దర్యాప్తుకె వచ్చిన జిల్లా కలెక్టర్ పర్యటనను సైతం టిడిపి నేతలు హైజాక్ చేశారని, పలాస కాశీబుగ్గ మున్సిపల్ వైసీపీ పార్టీ అధ్యక్షుడు శిస్టు గోపి విమర్శించారు. శుక్రవారం పలాసలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి దేశం నేతల చర్యలను తీవ్రంగా ఖండించారు. కూటమి నేతలు ప్రజాబలంతో గెలవలేదని ప్రజా సంక్షేమము వారికి పట్టడం లేదని ఆరోపించారు. పలాస కాశీబుగ్గ లో కోట్లాది రూపాయలు విలువ చేసే స్థలాలను రెవెన్యూ గ్రామాలను సైతం మార్చేసి తప్పుడు సర్వే నంబర్లతో రిజిస్ట్రేషన్లు చేయించుకొని, స్థలాలను అమ్ముకుంటున్నారని దుయ్యపెట్టారు. ఆ ప్రాంతంలో ధరలు పెరగడం తో ఒక మూర విలువ సుమారు లక్ష యాభై వేలు చొప్పున సెంటు స్థలం ఆరు లక్షల చొప్పున సుమారు నాలుగు ఎకరాల స్థలం కబ్జా చేసి 25 కోట్లు వరకు అమ్ముకుంటున్నారని మండి పడ్డారు. అధికార పార్టీకి చెందిన నాయకులు మైకులు ముందు ప్రవచనాలను చెప్పడం తప్పితే వాస్త రూపం దాల్చడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వ స్థలంలో అక్రమనిర్మాణం చేపడుతున్నప్పటికీ అధికారులు స్పందన లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వ స్థలంలోనే ప్రభుత్వ భవనాల నిర్మిస్తే అటు అధికారులకు ఇటు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ మధ్యకాలం లోనే కేంద్రియ విద్యాలయం కోసం పేదలు వేసుకున్న పునాదులను గుడిసెలను తొలగించి ఆ స్థలాలను ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్నారని, అలాంటప్పుడు ఈ ఆక్రమణ స్థలాన్ని కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని పలాస ఎమ్మెల్యే కు సవాల్ విసిరారు. వీటి పైన స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఈ అక్రమ కట్టడాలను తొలగించి సచ్చిలతను నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిర్మాణం కబ్జా అయితే వారిపైన చర్యలు తీసుకోండి, ఆ నిర్మాణ స్థలం కబ్జా కాకపోతే నా పైన ఎటువంటి చర్యలు తీసుకున్న నేను సిద్ధమని, ఈ ఛాలెంజ్ కు నేను కట్టుబడి ఉన్నానంటూ కూటమి నాయకులకు సవాల్ విసిరారు. త్వరలో వీటిపై మళ్లీ కలెక్టర్ దర్యాప్తు కోరతామని అన్నారు. అధికార పార్టీలో ఉండి భూఆక్రమణలపై సవాళు విసరడం కాదని, సవాళ్లు ను నిజాయితీతో నిరూపించుకోవాలని, ప్రతి సవాళ్లు విసిరారు.

## పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన



**నరసన్నపేట, ఫిబ్రవరి 6(వార్త):** నరసన్నపేటలోని పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పోలినాయుడు హాజరై, విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రకృతి సంరక్షణ ప్రతి పౌరుని బాధ్యతని ఆయన పేర్కొంటూ, పర్యావరణాన్ని కాపాడితేనే భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని తెలిపారు. అలాగే విద్యార్థులు భవిష్యత్తులో ఎంచుకునే చదువులు, కెరియర్ అవకాశాలపై స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. తమ ఆసక్తులు, సామర్థ్యాలను గుర్తించి సరైన కోర్సులను ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైడి వెంకట్రావు మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో బాధ్యతాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**ఆమదాలవలస, ఫిబ్రవరి 6(వార్త):** ఆమదాలవలస మండలం తొగరాం గ్రామ పంచాయతీకి చెందిన బంటుపల్లి భాస్కరరావు గారి కుమారుడు బంటుపల్లి రమేష్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మెడికవర్ హాస్పిటల్‌లో చికిత్స పొంది తేరుకొని ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ సతీమణి ప్రమీల బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి ప్రభుత్వ సహాయంగా రూ.1,39,000 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ప్రమీల ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి, అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్, తమ్మినేని అమర్నాథ్, తమ్మినేని నానితో పాటు పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రగతిశీల మహిళా సంఘం జనరల్ బాడీ సమావేశం



**పలాస, ఫిబ్రవరి 6(వార్త):** ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) శ్రీకాకుళం జిల్లా జనరల్ బాడీ సమావేశం బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్ష వర్గంగా కామ్రేడ్ కృష్ణవేణి, కామ్రేడ్ ఈశ్వరమ్మ, కామ్రేడ్ కుసుమ వ్యవహరించారు. ప్రధాన వక్తగా ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఎం.లక్ష్మి హాజరయ్యారు. మహిళలపై హింస, ఉపాధి, మద్యం, డ్రగ్స్, పోర్న్ వెబ్‌సైట్‌లకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళలు ఇంట బయట ఎక్కడ రక్షణ లేని, పరిస్థితులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరిస్థితి ఉందని, దీనికి కారణం ప్రభుత్వమే అని, మహిళలు సాధించుకున్నటు వంటి హక్కులను చట్టాలను కాలరాస్తున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని, మహిళలు ఉపాధి రంగాల్లో పనిచేస్తున్నటువంటి మహిళలకు రక్షణ లేదని, పని గంటల పెంచుతున్నారని, దీనికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. సమావేశంలో నాలుగు తీర్మానాలు చేశారు. ఫిబ్రవరి 12వ తేదీన నాలుగు లేబర్ కోడ్ రద్దు కోసం జరిగే దేశవ్యాప్త పారిశ్రామిక సమ్మెకు మద్దతు ఇచ్చామని, మహిళలపై హింస పెంచుతున్న మనువాద కార్పొరేట్ పాసిజానికి వ్యతిరేకంగా పోరాడుదామని, మహిళా చట్టాలు ప్రతిష్టంగా అమలు కార్యచరణ రూపొందించు కోవాలని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టాన్ని నీరుగారిచి జి రాంజీ గ్రామీణ పథకాన్ని మార్చడాన్ని ఖండిస్తూ మహిళలకు ఉపాధి కాపాడాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా బతకల ఈశ్వరమ్మ, ఉపాధ్యక్షురాలుగా బాగు చిన్నప్పన్నమ్మ, ప్రధాన కార్యదర్శిగా పోతనపల్లి కుసుమ, కార్యదర్శిగా జి. ప్రభావతి, కోశాధికారిగా బర్ల జానకి, ఆఫీసు బేరర్లుగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కె. హేమక్క, కె. జానకమ్మ, ఎస్. రజని, కే. లత, ఈ. సరస్వతి, కే. సుహాసిని, ఎం.మహాలక్ష్మి, వంకల ఢిల్లేశ్వరిలను నిర్మాణ జనరల్ బాడీ సమావేశం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

**నరసన్నపేట, ఫిబ్రవరి 6(వార్త):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను ప్రజలు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కె.వి. ప్రసాద్ రావు సూచించారు. శుక్రవారం నరసన్నపేట మండలం కంబకాయ గ్రామంలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ద్వారా రేషన్ కార్డులు, పెన్షన్లు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రతి అర్హ కుటుంబం సర్వేలో తమ వివరాలు నమోదు చేసుకోవడం ఎంతో అవసరమని అన్నారు. సర్వే ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఇప్పటికే సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామని ఎంపీడీవో వివరించారు. ప్రజల సహకారంతో ఈ సర్వే విజయవంతంగా పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మహా శివరాత్రి ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి

**-18న చక్రతీర్థ యాత్రకు ప్రత్యేక చర్యలు**

**- శ్రీముఖలింగం క్షేత్రంలో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎస్పీ మహేశ్వరరెడ్డి**



**జలుమూరు, ఫిబ్రవరి 6(వార్త):** మహాశివరాత్రి ఉత్సవాలకు శ్రీముఖలింగం క్షేత్రం ముస్తాబవుతున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గారు, జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి గారితో కలిసి ఆయన శుక్రవారం క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే గారు, దర్శనానికి వచ్చే భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లు, తాగునీటి వసతి, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ పనులను పర్యవేక్షించారు. అత్యవసర సేవల నిమిత్తం మెడికల్ టీమ్స్, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని స్పష్టం చేసిన ఆయన, సీసీ కెమెరాలతో పాటు డ్రోన్ల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉత్సవాల సమగ్ర పర్యవేక్షణ కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఉత్సవాల్లో అత్యంత కీలకమైన చక్రతీర్థ స్నానాల ఏర్పాట్లపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. 18వ తేదీన ఉదయం 10 గంటల వరకు దర్శనాలు కొనసాగుతాయని, మధ్యాహ్నం 12 గంటలకు చక్రతీర్థ యాత్ర ప్రారంభమవుతుందని ఆలయ సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. 17వ తేదీ సాయంత్రం నుంచే ఒడిశా సహా వివిధ ప్రాంతాల నుంచి భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున, పార్కింగ్ స్థలాలు మరియు ఇతర మౌలిక వసతులు సమృద్ధిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నాలుగు రోజుల పాటు జరిగే మహాశివరాత్రి ఉత్సవాల్లో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా చక్రతీర్థ స్నానాల రోజు వంశధార నది తీరంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశమున్నందున, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, తహశీల్దార్, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, స్థానిక సర్పంచ్ తమన్నగారి సతీష్ కుమార్, దేవా, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతినికేతన్ లో పరీక్ష పే చర్చ వీక్షణ

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 6(వార్త):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖ సూచనల మేరకు మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించిన పరీక్ష పే చర్చ 2026 కార్యక్రమం



శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో కార్యక్రమాన్ని డిజిట్ డిజిటల్ స్క్రీన్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు వీక్షించడం జరిగింది. అంతరం స్కూల్ చైర్మన్ డి. కృష్ణమూర్తి రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. పరీక్ష పే చర్చ అనేది విద్యార్థిని విద్యార్థులకు ఒత్తిడి లేని వాతావరణాన్ని సృష్టించడానికి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని,పరీక్ష పే చర్చ' అనేది ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని 'ఎగ్జాం వారియర్స్' అనే బృహత్తర ఉద్యమంలో భాగం.అనవసరమైన ఒత్తిడి మరియు ఒత్తిడితో నిండిన జీవన్మరణ పరిస్థితిగా పరీక్షలను మార్చకుండా, వాటిని సరైన దృక్పథంలో చూడాలని ప్రధాన మంత్రి ప్రతి ఒక్కరినీ కోరుతున్నారు. అభ్యాసం ఆనందకరమైన, సంతృప్తికరమైన మరియు ఎప్పటికీ అంతం కాని ప్రయాణంగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మేనేజర్ కె.సి. పూరి ఉపాధ్యాయులు సురేఖ, కృష్ణ పాల్గొన్నారు.

## క్విజ్ పోటీల్లో ఆదర్శ మోడల్ పాఠశాల విద్యార్థుల ఘన విజయం

**-విజేతలను అభినందించిన ప్రిన్సిపల్ పైడి ప్రవీణ**



**పోలాకి, ఫిబ్రవరి 6 (వార్త):** ఈదులవలస ఆదర్శ మోడల్ పాఠశాల విద్యార్థులు క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానాన్ని సాధించి పాఠశాలకు గౌరవం తీసుకువచ్చారని ప్రిన్సిపల్ పైడి ప్రవీణ తెలిపారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, గణతంత్ర వేడుకల సందర్భంగా పోలాకి జడ్పీ పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి విజయం సాధించారని అన్నారు. ఈ పోటీల్లో ఏడవ తరగతి విద్యార్థులు మేఘన, లక్ష్మి, శైలజతో పాటు ఆరవ తరగతి విద్యార్థులు జ్యోతి, వికాస్‌లు ప్రథమ స్థానంలో నిలిచారని వివరించారు. విద్యార్థుల విజయం వెనుక ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం ఎంతో ఉందని పేర్కొన్నారు. విజేతలైన విద్యార్థులను ప్రిన్సిపల్ పైడి ప్రవీణ అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## శ్రీముఖలింగం శివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయండి

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 6(వార్త):** శ్రీముఖలింగ క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డిలతో ఫోన్ ద్వారా మాట్లాడి ఏర్పాట్లపై ఆరా తీశారు. దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన జలుమూరు మండలం శ్రీముఖలింగంలో ఈనెల 15 నుంచి 18 వరకు జరిగే ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు వస్తారని, వారందరికీ సంతృప్తికరమైన దర్శనం కల్పించాలని మంత్రి సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరగకుండా చూడాలన్నారు. వంశధార నదిలో పుణ్యస్నానాలు ఆచరించే సమయంలో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని ఆదేశించారు. తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరాలో ఎక్కడా అంతరాయం కలగకూడదని కలెక్టర్‌కు స్పష్టం చేశారు. భద్రతా పరంగా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డికి మంత్రి పలు సూచనలు జారీ చేశారు. క్షేత్ర స్థాయిలో నిరంతరం సీసీ కెమెరాల నిఘా ఉండాలని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు. ముఖ్యంగా చక్రతీర్థ స్నానాల సమయంలో భక్తుల రక్షణ కోసం గజఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణతో శివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

## బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవం

*** నేటి నుంచి మందసలో వాసుదేవుని బ్రహ్మోత్సవాలు**

*** ముస్తాబైన మందస * భక్తుల రక్షణకు భారీ బందోబస్తు**

**మందస, ఫిబ్రవరి 6(వార్త):** శ్రీవాసుదేవుని బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 7వ తేదీ నుంచి 13వరకు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. వాసుదేవ పెరుమాళుని 17వ బ్రహ్మోత్సవాలను ఆలయ అభివృద్ధి కమిటీ విజయవంతం చేయడానికి అహర్నిశలు శ్రమిస్తోంది. ఈ నెల 7న ఉదయం 9గంటలకు శ్రీఆంజనేయస్వామి అభిషేక మహోత్సవం, అలంకారం, అర్చన, సుందరకాండ పారాణయణం, భజన సంకీర్తనలు నిర్వహిస్తారు. 8న ఉదయం 9గంటలకు శ్రీవాసుదేవ పెరుమాళ్ వారి అభిషేకం, (ఉత్సవారంభస్నపనం), అలంకారం, అర్చనలు, జీయరా స్వాముల అనుగ్రహభాషనం, సాయంత్రం శ్రీమన్నారాయణ భక్తి సంఘం(లొహరిబంద) భక్తి సంగీతవిభావరి, మహేంద్ర కళామండలి(మందస) బృందంతో భక్తి సంగీత విభావరి, 9న ఉదయం 9గంటలకు గరుడపూజ, ధ్వజారోహణం, హనుమద్వాశహనం, శ్రీసప్తస్వరాల సంగీత పాఠశాల(విశాఖపట్నం) సంగీత విభావరి, శేషవాహనం, సాయంత్రం కుమారి, చలపరాయి, అమృతవర్షిణి (సీహెచ్ కపాసుకుద్ధి) సంగీతవిభావరి, శ్రీసాయి మెహర్ నృత్య కళానికేతన్(మందస) నృత్య ప్రదర్శన జరుగుతుంది. 10న ఉదయం 9గంటలకు కల్పవృక్ష వాహనం, అన్నమయ్య సారస్వత వికాసిని(మందస) సంగీత విభావరి, సాయంత్రం ఎదుర్కోలు ఉత్సవం, పొందల శ్రీనివాస్(బెజ్జిపుట్టుగ) బృందం సంగీత విభావరి, శివశ్రీ నృత్య కళానికేతన్(శ్రీకాకుళం) నృత్య ప్రదర్శన, 11న ఉదయం 9గంటలకు శ్రీవాసుదేవపెరుమాళ్ కళ్యాణ మహోత్సవం, శ్రీఅన్నమయ్య హరిశరణాగతి సమాఖ్య(పలాస) బృందంతో అన్నమయ్య కీర్తనలు, సాయంత్రం గరుడవాహనం, ఆరంగి వెంకటరావు(ముత్యాలపేట) బృందం సంగీత విభావరి, హరిప్రియ(రాజమండ్రి) నృత్య ప్రదర్శన జరుగుతుంది. 12న ఉదయం 9గంటలకు పొన్నచెట్టు వాహనం, తెప్పోత్సవం, టి.గోవింద్(సోంపేట) బృందం సంగీత విభావరి, నాట్యశ్రీ నృత్య కళానికేతన్(ఆముదాలవలస) బృందం నృత్య ప్రదర్శన, 13న ఉదయం రథోత్సవం, చక్రస్నానం, సాయంత్రం ద్వాదశరాధన, శ్రీపుష్పయాగం నిర్వహిస్తారు. అదేవిధంగా ప్రతీరోజూ ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సుప్రభాతసేవ, ప్రాతఃకాలారాధన, నివేదన, గోష్టి, యాగశాలలో ధ్వారతోరణ, ధ్వజకుంభారాధన, వేద విన్నపములు, చతుఃస్థానార్చన, విశేషహోమములు, పంచసూక్త, పరివార, ప్రాయశ్చిత్త హోమములు, నివేదన, నిత్యపూర్ణాహుతి, బలిహారణ, శాత్తుముర్రై, శ్రీవిష్ణుసహస్రనామ స్తోత్రపారాయణం, ప్రసాదగోష్టి కార్యక్రమాలుంటాయి. అదేవిధంగా ప్రతీరోజూ విశేష కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఉపన్యాసాలు, సంకీర్తనలు, కోలాటాలు కార్యక్రమాలు జరుగుతాయి. బ్రహ్మోత్సవాలను ఘనంగా జరిపించడానికి శ్రమిస్తున్నారు. ఇప్పటికే మందస పట్టణం కూడా సుందరంగా అలంకరించుకుంది. ఆలయం, ఆలయ ఆవరణ, పరిసరాలను నిర్వాహలు ముస్తాబు చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఏర్పాట్లు చేశారు. ఒడిశా నుంచి ప్రత్యేకంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నారు. దారి పొడవునా వ్యాపారులు దుకాణాలు, అంగళ్లు పెట్టుకుంటున్నారు. రంగురంగుల విద్యుద్దీపాలతో మందస కనువిందు చేస్తోంది.

## విద్యార్థులకు గణిత క్విజ్ పోటీలు

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 6 (వార్త):** సిక్కోలు గణిత ఉపాధ్యాయ వేదిక ఆధ్వర్యంలో సంతబొమ్మాలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 6 ,7 తరగతుల విద్యార్థులకు మండల స్థాయి గణిత క్విజ్ పోటీలు శుక్రవారం నిర్వహించారు.ఈ పోటీలలో సంతబొమ్మాలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం, సీతానగరం ప్రాథమిక ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం, బోరుభద్ర ఉన్నత పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. విజేతలకు మండల విద్యాశాఖ అధికారి చిన్నవాడు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధికి అడ్డంకి.. రాజకీయ ఊతం!

**- క్షేత్ర సహాయకురాలి తొలగింపుతో తొమ్మిది నెలలుగా నిలిచిన పనులు**

**- వలసబాటలో కూలీలు**




**జలుమూరు, ఫిబ్రవరి 6(వార్త):** హుస్సేన్పురం పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం పనులు గత తొమ్మిది నెలలుగా పూర్తిగా నిలిచిపోయాయి. అధికార పార్టీకి మద్దతుదారునిగా మెలిగిన ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకురాలిని అక్రమాల కారణంగా విధుల నుంచి తొలగించినప్పటి నుంచి గ్రామాల్లో ఉపాధి పనులు జరగడం లేదు. కొత్త వ్యక్తిని నియమించకుండా కొందరు రాజకీయంగా వ్యవహరిస్తుండటమే ఈ పరిస్థితికి ప్రధాన కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. హుస్సేన్పురం, బావాజీపేట, ˇమ్మయ్యపేట, తమ్మయ్యపేట కాలనీ, కూన దాలయ్యపేట గ్రామాల్లో సుమారు 30 గ్రూపుల్లో 400 మంది కూలీలు ఉపాధి హామీ పథకంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అయితే, గత ఏడాది మే నెల నుంచి పనులు నిలిచిపోవడంతో గ్రామీణ కూలీలు ఉపాధి కోసం దూర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఉపాధి హామీ పథకంలో క్షేత్ర సహాయకురాలి అక్రమాలపై గ్రామానికి చెందిన కొందరు కలెక్టరుకు ఫిర్యాదు చేయడంతో డ్వామా పీడీ సుధాకర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఈ విచారణలో మస్టర్లలో అవకతవకలు చేసి సుమారు రూ.3.50 లక్షల నిధులు దుర్వినియోగం చేసినట్టు తేలింది. దీంతో జిల్లా అధికారులు ఆమెను విధుల నుంచి సస్పెండ్ చేయడమే కాకుండా, మరో ఐదుగురిని కూడా నిధుల దుర్వినియోగానికి బాధ్యులుగా గుర్తించారు. అయితే, ఆమెను తిరిగి విధుల్లోకి తీసుకునే వరకు ఉపాధి పనులు జరగనివ్వబోమని కొందరు అధికార పార్టీకి చెందిన నాయకులు చెబుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తొలగింపు జరిగి తొమ్మిది నెలలు గడిచినా కొత్త క్షేత్ర సహాయకురాలిని నియమించకపోవడం, మండల అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే సమస్యను మరింత తీవ్రతరం చేస్తున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రాజకీయాలకు అతీతంగా తక్షణమే కొత్త క్షేత్ర సహాయకురాలిని నియమించి ఉపాధి హామీ పథకం పనులను పునఃప్రారంభించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఉపాధి హామీ పథకం లక్ష్యమైన గ్రామీణులకు ఉపాధి కల్పన రాజకీయాలకు బలికాకుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందన్నది గ్రామీణుల ఆకాంక్ష.

# మున్సిపల్ గర్ల్స్ స్కూల్‌లో విద్యాంజలి 2.0




**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 6(వార్త):** ఒక రోజు శిక్షణ కార్యక్రమం భాగంగా మండలంలోని ల్ల ప్రధానోపాధ్యాయులకు, సి.ఆర్.ఎం.టీ లు, స్కూల్ మానేజ్మెంట్ చైర్మన్ లకు ఎం ఈ వో లు అప్పారావు విశ్వనాథ్ ల అధ్యక్షతన విద్యాంజలి 2.శీ శిక్షణా కార్యక్రమం జరిగింది. ప్రధానమంత్రి ఆలోచన ప్రాప్తికి సమాజ భాగస్వామ్యంతో పాఠశాల ల అభివృద్ధి అనే కాన్సెప్ట్ తో భారతీయ పౌరుడినుండి ఎన్ అర్ ఐ వరకు ఏ పాఠశాల కైనా సేవలు విభాగాలలో సహాయం చేయడానికి ముందుకు రావచ్చునని చెప్పారు.ముందుగా పాఠశాల హెచ్ ఎం తన పాఠశాల కు అవసరమైనవి.విద్యాంజలి పోర్టల్ లో నమోదు చేసుకోవాలని,విద్యాంజలి నమోదు అయిన అవసరాలను కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబల్ క్రింద పారిశ్రామిక వేత్తలు , పూర్వవిద్యార్థులు,పదవీ విరమణ చెందినవారు ఎవరైనా దాతలు ముందుకు రావచ్చునని, అన్ని పాఠశాలలు విద్యాంజలి పోర్టల్ లో నమోదు చేసుకోవలెనని తెలిపారు.విద్యాంజలి పోర్టల్ లాగిన్ ద్వారా సేవలు దేశం లో ఏ పాఠశాల లు కైనా అందించవచ్చునని, మన పాఠశాల భవిష్యత్తు ను తీర్చిదిద్దడం లో మీ పాత్ర మన పిల్లలు భవిష్యత్ కేవలం తరగతి గదులు లో కాదు, మన సమాజం యొక్క సమిష్టి బాధ్యత లో రూపుదిద్దుకుంటుది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ,ఉపాధ్యాయులు, ప్రభుత్వంతో పాటు సమాజం లో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం.ఈ గొప్ప ఆలోచనను నిజం చేయడానికి భారత ప్రభుత్వం విద్యాంజలి అనే ఒక అద్భుతమైన కార్యక్రమాన్ని ప్రారంభించబడిందని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు, చెర్మన్ లు, మండల విద్యాశాఖధికారులు, రిసోర్స్ పర్సన్ లు జె.ప్రకాష్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, కె.చంద్రశేఖరం ఉపాధ్యాయులు పాల్గున్నారు.

# అవయవదానంతో నలుగురికి పునర్జన్మనిచ్చాడు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 6(వార్త):** మరణించి కూడా మరో నలుగురికి పునర్జన్మ ఇచ్చి ఆదర్శంగా నిలిచాడు గణేష్. రాగోలులోని జేమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి కుటుంబ సభ్యులు తమ బాధను దిగుమందుకొని అవయవదానానికి ముందుకు వచ్చారు. ఆసుపత్రి వర్గాల సమాచారం ప్రకారం ప్రమాదం కారణంగా జంప్ ఆసుపత్రిలో చేరిన వ్యక్తి పరిస్థితి విషమించడంతో వైద్యులు ఆయనను బ్రెయిన్ డెడ్‌గా ప్రకటించారు. ఈ క్రమంలో ఆసుపత్రి కౌన్సిలర్లు, జీవనదాన ప్రతినిధులు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా వారు సానుకూలంగా స్పందించి, అవయవదానానికి అంగీకరించారు.




కీ॥శే॥ మంచాల గణేష్

## విద్యాంజలి 2.0 శిక్షణతో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం



**జలుమూరు, ఫిబ్రవరి 6(వార్త):** జలుమూరు మండలంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో శుక్రవారం విద్యాంజలి 2.0 శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి--2 ప్రసాదరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, దాతల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో విద్యాంజలి 2.0 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాలల అభివృద్ధిలో సమాజ సహకారం కీలకమని పేర్కొన్న ఆయన, విద్యా రంగానికి అవసరమైన వనరులు, మౌలిక సదుపాయాల కల్పనలో ఈ కార్యక్రమం ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మెండ రామారావు రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించి, విద్యాంజలి 2.0 లక్ష్యాలు, అమలు విధానం, పాఠశాల స్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొని, శిక్షణా అంశాలపై చర్చించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## విద్యాంజలి 2.0పై శిక్షణ




**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 6 (వార్త):** మండల వనరులకేంద్రంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, చైర్మన్లకు విద్యాంజలి 2.0 శిక్షణ కార్యక్రమం కోర్స్ డైరెక్టర్, మండల విద్యాధికారి జి.చిన్నవాడు, అర్జునరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ శిక్షణలో పాఠశాలలో అభివృద్ధికి ఉపాధ్యాయ, సభ్యులు వాలంటీర్‌గా పనిచేయాలని సూచించారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలనీ, పాఠశాల ఎన్రోల్మెంట్ డ్రైవ్‌కు సహకరించాలని సమాజపరం గా చైతన్య పరచాలని కోరారు. విద్యాంజలి ద్వారా సబ్జెక్టు అసిస్టెన్స్, టీచర్స్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, యోగ, బాషా సామర్థ్యములు, ఒకేషనల్ స్కిల్స్, అడల్ట్ ఎడ్యుకేషన్, కెరీర్ కౌన్సిలింగ్, న్యూట్రిషన్ సపోర్ట్, హెల్త్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ మీటింగ్, తదితర విషయాల్లో విషయవగాహన ను రిసోర్స్ పర్సన్స్ కొండాలవెంకట రమణ, గంగన్న, భాస్కరరావు, ఎ వెంకటేష్, తేజ వివరించారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546